# అల్లరి

ALLARI



## చెప్పుకోండి

- నీళ్లలో పుడుతుంది. నీకూ – నాకూ రుచిని ఇస్తుంది?

**- ఉప్పు**

- వీధిరాజుకు కొప్పు ఉన్నది కానీ, జుట్టు లేదు. కళ్లు ఉన్నాయి కానీ, చూపులేదు?

**- కొబ్బరికాయ**

- చెట్టుకు కాయని కాయ.. కరకరలాడే కాయ?

**- కజ్జికాయ**

## పెద్దల మాట



హృదయం అనేది తెలివి కంటే గొప్పది. మెదడులో తెలివిని చేర్చడం కంటే.. హృదయాన్ని ఉపయోగించి పెరగడంపైనే దృష్టి పెట్టాలి.

**- మహాత్మా గాంధీ.**

## టంగ్ ట్విస్టర్



Biting
babies ride
battle toys
while bumbling
boys brave
bald biting
babies.

## రంగులేయండి



**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**



# మిఠాయిలు

**బెంగాలీ కథ**

**ఒకపారి** గోపాల్ బంద్, ఆయినె దోస్తు.. పనిమీద పొరుగుదేశం వోయింద్రు. పెద్దబజార్ల కెల్లి నడుసుకుంట వోతుంటె.. ఆళ్లకు మిఠాయిల దుకునం గనిపిచ్చింది. మిఠాయిలు సూడంగనే.. నోట్లె నీళ్లూరినయి. జేబుల సూత్తె పైసలు తక్వ ఉన్నయి. ఎట్లనన్న మిఠాయిలు తినాల్నని అనుకున్నరు ఇద్దరూ. గంతట్లకే గోపాల్‌కు ఒక ఇకమతు దోశింది. దోస్తు శెవుల ఏదో శెప్పిండు. ఇద్దరు గల్శి దుకునంలకు వోంగనే.. ఈల్ల టెక్కుటక్కు జూశి.. ఎవలో పెద్దోళ్లు అచ్చింద్రని దుకునమాయినె మస్తు మర్యాద జేశిండు. ఇద్దరు కడుపు నిండ మిఠాయిలు దిన్నరు. గంటైనంక

గోపాల్ లేశి.. ''ఎంతైంది?'' అంట అడిగిండు. ''అయిదు రూపాలు!'' అంట జెప్పిండు దుకునమాయినె. గోపాల్ పైసలు ఇచ్చినట్టు జేశి.. జేబుల శెయ్యి వెట్టిండు. ''అద్దద్దు! పైసలు నేనిత్త!'' అంట దోస్తు గూడ జేబుల శెయ్యి వెట్టిండు. గట్ల ఇద్దరు 'నేనిత్త!' అంటే.. 'నేనిత్త!' అనుకుంట అద్దగంటసేపు ఆగమాగం జేశింద్రు. ఈళ్ల దోస్తానాకు ఖుషీగావాల్నా..? గిరాకీ టైముల లొల్లికి పరేషాన్ గావాల్నా..? తెల్వక దుకునం సేటు హైరానైండు. ఆయినెను జూశి ఆళ్ల ఇకమతు వారిందని ఎరికై గోపాల్ అన్నడు.. ''ఇగో! నువ్వే ఫైస్‌లా జెయ్యాలె! మా ఇద్దరి శేతుల్ల ఐదు రూపాల బండ్లున్నయి. నువ్వు కండ్లకు బట్ట గట్టుకొని, ఎవలను అందుకుంటే.. ఆళ్లం పైసలు గడుతం!'' అంట జెప్పి, దుకునమాయినె కండ్లకు దస్తీ గట్టి మెల్లగ తప్పిచ్చుకున్నరు. గా ముచ్చట దెల్వని దుకునపాయినె.. లెంకుతనే ఉన్నడు.

**... ✍ పత్తిపాక మోహన్**



## మీకు తెలుసా?



**రంగులను** మొదటిసారిగా గుర్తించినప్పుడు మనకు తెలిసినవాటి పేర్లనే పెట్టాం. ఆకుపచ్చ, వంకాయ రంగు, కృష్ణ నీలం, పెసర పచ్చ.. ఇలా! అయితే, 'ఆరెంజ్' అన్నది మాత్రం ముందుగా రంగుగానే వాడుకలో ఉంది. ఆ తర్వాతే ఆ పేరును పండుకు పెట్టారు.

## అమర్చండి



O B L G E

**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

## పద్యం - భావం

**త్రాడు పాముటంచు దాజూచి భయపడు**
**దెలిసి త్రాడటన్న దీరు భయము**
**భయము తీరినపుడె బ్రహ్మంబు తానగు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** కొందరు తాడును పాముగా భ్రమించి భయపడతారు. అది పాము కాదు.. తాడు అన్న నిజాన్ని తెలుసుకున్న క్షణంలో, భయం తొలగిపోతుంది. భయం తొలగితే ఆనందం కలుగుతుంది. రజ్జుసర్ప భ్రాంతి లాంటిదే సంసారం. సంసారం భ్రాంతి అనే సత్యాన్ని గుర్తించినవాడు.. తానే బ్రహ్మ అవుతాడు. అందుకే 'ఆనందో బ్రహ్మ' అని అన్నారు.